



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 89 | గురువారం 20 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 89 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 THURSDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...

### రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి.కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు.ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ రాయిటర్స్ కథనం... నారా లోకేశ్ స్పందన

### 16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి: పారదర్శక పాలన, సంస్కరణలే ఇందుకు కారణమన్న లోకేశ్



అమరావతి ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధి ప్రస్థానంపై, ముఖ్యంగా తన గురించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'రాయిటర్స్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేవలం 16 నెలల వ్యవధిలోనే రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) భారీ పెట్టుబడులను ఆకర్షించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. వ్యాపార నిర్వహణలో వేగం, పారదర్శకత, సాహసోపేతమైన సంస్కరణల ఎజెండాపై తమ ప్రభుత్వం స్థిరంగా దృష్టి సారించడం వల్లే ఇది సాధ్యమైందని లోకేశ్ వివరించారు. ఈ విజయాల ఫలితంగా సుపరిపాలన, ఆర్థిక పునరుజ్జీవంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**రాయిటర్స్ కథనం ఇదే...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కేవలం 16 నెలల వ్యవధిలో ఏకంగా 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను సాధించి దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసిన 42 ఏళ్ల నారా లోకేశ్, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక శక్తిగా నిలుస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో తమ పార్టీకున్న పలుకుబడిని ఉపయోగించుకుంటూ, అధికారిక జాప్యాన్ని అధిగమించి, బిలియన్ డాలర్ల ప్రాజెక్టులకు సైతం వేగంగా అనుమతులు సాధిస్తున్నారు.ఆయన తండ్రి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం, కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండటం రాష్ట్రానికి ఎంతో కలిసి వస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యూహం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. టెక్ దిగ్గజం గూగుల్, భారతదేశంలోనే తన అతిపెద్ద పెట్టుబడిగా 15 బిలియన్ డాలర్లతో ఏపీలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. అదేవిధంగా, ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ దాదాపు 17 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారీ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. అదానీ గ్రూప్ సైతం ఇప్పటికే రాష్ట్రంలో 5 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టగా, రాబోయే పదేళ్లలో మరో 12 బిలియన్ డాలర్లను పోర్టులు, సిమెంట్, డేటా సెంటర్లు, ఇంధన రంగాల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. "మీ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదం కేవలం మాటలకే పరిమితం కాలేదు. మాలాంటి పెట్టుబడిదారులకు అది ప్రత్యక్ష అనుభవం" అని అదానీ గ్రూప్ అధినేత కరణ్ అదానీ స్వయంగా ప్రశంసించడం విశేషం.భారత్‌లో డేటా సెంటర్ కోసం గూగుల్ స్థలాన్ని అన్వేషిస్తోందని తెలియగానే లోకేశ్, ఆయన యువ అధికారుల బృందం రంగంలోకి దిగింది. పన్ను విధానాలు, డేటా భద్రత వంటి అంశాలపై గూగుల్ లేవనెత్తిన సందేహాలను కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించి, స్పష్టమైన హామీలు ఇప్పించారు. దీంతో నెలల వ్యవధిలోనే గూగుల్ ఒప్పందం ఖరారైంది. అదేవిధంగా, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పొరుగు రాష్ట్రం నుంచి ముడి ఖనిజాన్ని తరలించేందుకు అవసరమైన 200 కిలోమీటర్ల స్లర్రీ పైప్‌లైన్‌కు ప్రధాని మోదీ నుంచి తక్షణమే అనుమతులు సాధించారు. "కేంద్ర ప్రభుత్వంలో మాకు బలమైన గొంతు ఉంది. దానివల్లే వేగంగా పనులు జరుగుతున్నాయి" అని లోకేశ్ చెబుతున్నారు. ఈ దూకుడుతో 2029 నాటికి రాష్ట్రానికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.అయితే, ఏపీ దూకుడుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పొరుగున ఉన్న కర్ణాటక, గూగుల్ డేటా సెంటర్‌ను తాము కోల్పోవడానికి కారణం ఏపీ ప్రభుత్వం విద్యుత్, నీరు, భూమి వంటివాటిపై భారీ రాయితీలు ఇవ్వడమేనని ఆరోపించింది. దీనిపై లోకేశ్ తనదైన శైలిలో స్పందిస్తూ, "ఆంధ్రా భోజనం కారంగా ఉంటుందంటారు. మా పెట్టుబడులు కూడా అలాగే ఉన్నట్లున్నాయి. కొందరు పొరుగువారికి ఆ సెగ అప్పుడే తగులుతోంది!" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ మేరకు రాయిటర్స్ తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది.

## 'వోకల్ ఫర్ లోకల్' మంత్రం.. పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు



అమరావతి: శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు.హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం 'వసుధైవ కుటుంబం' అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్" అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో 100 గిర్ జాతి ఆవులను పేద కుటుంబాలకు ప్రధాని తన చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' ద్వారా పేదల జీవితాల్లో మార్పు తెస్తున్నామని వివరించారు.దేశం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతోందని, దీనికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని స్వీకరించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడి 'ఆత్మనిర్భర్ భారత్' సాకారమవుతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా ప్రేరణతో కరుణ, శాంతి మార్గంలో పయనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

## ఆ సమయంలో సత్యసాయి నాకు ఫోన్ చేసి, ఒక పుస్తకం పంపించారు: సచిన్ టెండుల్కర్

- ప్రజలను జడ్జ్ చేయవద్దని, వారిని అర్థం చేసుకోవాలని చెప్పేవారన్న సచిన్
- ప్రజలకు సేవ చేయడమే సత్యసాయి లక్ష్యంగా పెట్టుకునే వారన్న క్రికెట్ దిగ్గజం
- తనకు పుస్తకం పంపించిన సంవత్సరమే ట్రోఫీ గెలవడం గోల్డెన్ మూమెంట్ అన్న సచిన్

అమరావతి: 2011 ప్రపంచ కప్ సమయంలో తాను బెంగళూరులో ఉన్నప్పుడు సత్య సాయిబాబా తనకు ఫోన్ చేసి ఒక పుస్తకం పంపించారని క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ గుర్తు చేసుకున్నాడు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు సచిన్ కూడా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలను జడ్జ్ చేయకుండా వారిని అర్థం చేసుకోవాలని సత్యసాయి చెప్పేవారని అన్నాడు. అలా చేస్తే చాలా సమస్యలు తొలగిపోతాయని కూడా చెప్పారని వివరించాడు.ప్రజలకు సేవ చేయడమే సత్యసాయి లక్ష్యంగా పెట్టుకునేవారని, వారి ఉన్నతికి ఆయన కృషి చేశారని వెల్లడించాడు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని...



సత్యసాయి ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించేందుకు పాటుపడ్డారని సచిన్ కొనియాడాడు. బలహీన వర్గాలకు సాయం చేయడమే నిజమైన గెలుపు అని, సత్యసాయిని కలిసిన వారికి ఎవరికైనా ఈ విషయం అర్థమవుతుందని తెలిపాడు. 2011 ప్రపంచ కప్‌లో తాను ఆడినప్పుడు భావోద్వేగాలు అధికంగా ఉండేవని, బెంగళూరులో ఉన్న సమయంలో తనకు సత్యసాయి ఫోన్ చేసి పుస్తకం పంపించారని సచిన్ గుర్తుచేసుకున్నాడు. ఈ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని అన్నాడు. ఆ సంవత్సరమే తాము ట్రోఫీని గెలుచుకున్నామని వెల్లడించాడు. అది తనకు గోల్డెన్ మూమెంట్ అని సచిన్ టెండుల్కర్ పేర్కొన్నాడు.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

### షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రిబ్యునల్

### రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రిబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటు న్నట్లు వార్తలు వస్తున్నాయి.గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హెూంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పో ల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించి ంది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

### నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు

### పాట్నాలోని గాంధీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్

### బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి



న్యూఢిల్లీ : ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పిం చనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హెూదాను నిలబెట్టుకుంది.

# ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతుల ద్వారా అభివృద్ధి ని సాధించాలి

## గ్రూప్ కెప్టెన్, సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ సబ్యసాచి శ్రీ వాస్తవ్




రాయల్ జర్నలిజం (బాపట్ల) మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన భారతదేశంలో వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు 50 శాతానికి పైగా మద్దతునిస్తుందని, ఇది ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రేరణగా నిలిచిందని భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్, సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ సబ్యసాచి శ్రీ వాస్తవ్ అన్నారు. దీక్షారంభ 9 వ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వ్యవసా య రంగంలో జరిగిన విప్లవాత్మకమైన ఆకుపచ్చ, బూడిద, హరిత, రెడ్, యెల్లో తదితర విప్లవాలు గురించి వివరిస్తూ హరిత విప్లవం లో భాగంగా హెచ్ వై. వి. విత్తనాల వినియోగం, యాంత్రీకరణ, ఎరువులు, పురుగుమందుల ప్రాధాన్యం వంటి అంశాల గురించి తెలియజేసారు. హరిత విప్లవం సందర్భంగా తలెత్తిన సమస్యలు, మట్టి క్షీణత, పోషక లోపాలు, నీటి సమస్యల తో పట్టు శ్వేత విప్లవం (ఆపరేషన్ ఫ్లడ్) ప్రాధాన్యత గురించి వివరించారు. విద్యా ర్థులలో దేశభక్తిని పెంపొందిం పజేయ దానికి ప్రముఖ యుద్ధ వీరుడైన సాథాస్ సింగ్ భాటి యదార్థ గాథను వర్ణించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలో భాగాలైన ప్రెసిషన్ వ్యవసాయం, స్మార్ట్ ఫార్మింగ్, సెన్సర్లు, రిమోట్ సెన్సింగ్, ఏ.ఐ. ఆధారిత పంట పరిశీలన, కంట్రోల్డ్ ఎన్విరాన్మెంట్ అగ్రికల్చర్, వెర్టికల్ ఫార్మింగ్, హైడ్రోపోనిక్స్, అక్వాపోనిక్స్ వంటి ఆధునిక పద్ధతులను విద్యార్థులకు పరిచయం చేసి డ్రోన్లు, రోబోటిక్స్, జన్యు ఇంజినీరి ంగ్, బ్లాక్చైన్ వంటి నూతన సాంకేతికాలు వ్యవసా యం రూపాన్ని మారుస్తున్నా యని ప్రస్తుతం వ్యవసా య రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, వాతావరణ మార్పులు, కొత్త పురుగులు, వ్యాధులు, తగిన పొడిగి ంపు సేవల లేమి గురించి అవగాహన కల్పించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు దేశ వ్యవసాయ ఉత్పత్తిని పెంచే సామర్థ్యం కలిగిన భవిష్యత్ అగ్రి-ప్రొఫెషనల్స్గా ఎదిగి, సమాజానికి సేవ చేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి, డాక్టర్ ఎం. శ్రీరేఖ (వ్యవసాయ శాస్త్ర విభాగం), డాక్టర్ కె. సుశీల (ఆర్థిక శాస్త్ర విభాగం), డాక్టర్ ఎం. సంధ్య (బయోటెక్నాలజీ విభాగం) డాక్టర్ డి. రమేష్ (గణాంకాల విభాగం), సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు శరవేగంగా పూర్తి చెయ్యాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల)నవంబర్ 19: బాపట్ల జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయాశాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ చెప్పారు. అలసత్వం ప్రదర్శించరాదన్నారు. వాడరేవు-చిలకలూరిపేట 167 ఏ జాతీయ రహదారి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. చీరాల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తయితే రహదారి నిర్మాణం ముగుస్తుందని గుత్తేదారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందు కొరకు సికింద్రాబాద్ లోని రైల్వే చీఫ్ ఇంజినీర్ తో ఫోన్లో మాట్లాడారు. బ్రిడ్జి త్వరగా నిర్మించాలన్నారు. గుంటూరు-నిజాంపట్నం జాతీయ రహదారి పనులు త్వరగా చేపట్టాలన్నారు. నిడుబ్రోలు నుంచి చందోలు వరకు రూ.8 కోట్లతో 4.6 కిలోమీటర్లు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి త్వరగా పూర్తి చేయాలన్నారు. రేపల్లె-నిజాంపట్నం, చందోలు-నిజాంపట్నం రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు నుంచి బాపట్ల వరకు నాలుగు వరు సల రహదారి నిడుబ్రోలు మీదుగా బైపాస్ ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సూర్యలంక నగరవనం వద్ద బోట్ ల పార్కింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులను పరిశీలించాలన్నారు. పర్యాటకరంగంగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జల వనరుల శాఖ కాల్వను రూ.11 కోట్లతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పర్యాటకుల సంఖ్య మరింత పెరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిజాంపట్నం ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి కాకపోవడంపై ఆరా తీశారు. పనులు నిలిచి పోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఏడి గాలి దేవుడు, ఆర్ అండ్ బి డి అరుణకుమారి, జలవనరుల శాఖ డీఈలు, పర్యటక శాఖ డీఈలు, పాల్గొన్నారు.



# డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి హానికరం

## బాపట్ల పట్టణ సీఐ ఆర్ రాంబాబు



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 19: బాపట్ల పట్టణంలోని సరస్వతి. గర్ల్స్ హైస్కూల్.నందు. బుధవారం. బాపట్ల పట్టణ సీఐ ఆర్ రాంబాబు. బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం, వారు విద్యార్థుల కు. శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ. విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు క్రమశిక్షణ సమాజం పట్ల ఏ విధంగా అప్రమత్తంగా మెలగాలి అనే అంశాల పట్ల, విద్యార్థులకు భవిష్యత్తు పట్ల మోటివేషన్ ఇచ్చి, సమాజ శ్రేయస్సు కు విద్యార్థి దశలో ఏ విధంగా మెలగాలి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరాలంటే ఏ విధమైన విద్య అభ్యసించాలి, అభివృద్ధి చెందాలి, అనే అంశాలు మరియు డ్రగ్స్ వాడటం ఏ విధంగా ఆరోగ్యానికి,సమాజానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, మొదలగు అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో. బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం. సరస్వతి. గర్ల్స్ హైస్కూల్. ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలల్లో అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలి


## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 19: వైద్య విధాన పరిషత్ ఆధీనంలోని ప్రాంతీయ వైద్యశాలలో అభివృద్ధి పనులపై బుధవారం ఆయన సమావేశం నిర్వహిం చారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. మెరుగైన వసతులు, సదుపాయాలకొరకు రూ.23.75 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. స్కానింగ్ సెంటర్లు, క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు పనులలో ప్రతివారం పురోగతి కనిపించాలన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాకు రావడంతో ప్రధానంగా చీరాల, బాపట్ల ప్రాంతీయ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏపీఎంఐడిసి ఇంజినీరింగ్ అధికారులు ప్రతివారం కలెక్టరేట్ కు నివేదిక పంపాలన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ను 2026 మే నెల నాటికి పూర్తి చేయాలన్నారు.ఆర్టిజం సెంటర్, భవిత సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అవసరత ఉన్న చిన్నారుల భవిష్యత్తు కొరకు ఆర్టిజం కేంద్రాలు ఏంతగానో ఉపకరిస్తాయన్నారు. చీరాల ఈపురుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడానికి అధికారిక అనుమతులు వచ్చాయన్నారు. బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో రూ. 27.5 లక్షలతో ఆర్టిజం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇదే ప్రాంతంలో భవిత కేంద్ర ఏర్పాటుకు అనుకూలమైన భవనం, పరిస్థితులు ఉన్నాయని వివరించారు. అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వైద్య విధాన్ పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డా. పద్మావతి, ఏపీ ఎమ్ ఐ డి సి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# బ్రాహ్మణ వెల్ఫేర్ క్రెడిట్ సొసైటీ నెంబర్ షిప్



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 19: బ్రాహ్మణ సోదరి సోదరీమణులకు తెలియజేయడం ఏమనగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ క్రెడిట్ సొసైటీ నెంబర్ షిప్ లు తీసుకోవడం జరుగుతుంది.ఎవరైనా ఈ నెంబర్ షిప్ లో 600 రూపాయల సొసైటీకికడితే 500 రూపాయలు బాండ్ మళ్ళ మనకి సొసైటీఇవ్వటం జరుగుతుంది. ఈ యొక్క నెంబర్ షిప్పులు వల్ల ఉపయోగము ఏమిటంటే 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు ఉన్నవారు ఎవరికైనా సరే రిస్కు కవరేజీ ఇన్సూరెన్స్ ఒక 50,000 రూపాయలు వస్తుంది.వీటికి కావాల్సిందల్లా ఆధార్ కార్డు ఇంకొకటి డ్రైవింగ్ లైసెన్స్ కానీ లేదా ఏ దైన సరే ఇంకొక ప్రూఫ్ కావాలి. ఒక ఫోటో ఆధార్ కి లింక్ అయినఫోన్ నెంబర్ ఇస్తే ఈ నెంబర్ షిప్ చేయడం జరుగుతుంది ట (ముఖ్య గమనికఊ)-గతంలో నెంబర్ షిప్ తీసుకొని బాండ్లు రానివాళ్లు అలాగే ఒకసారి మీరు కూడా చెక్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నాను మీరు వచ్చేటప్పుడు మీ ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావలెను పూర్తి వివరములకు దుర్గాప్రసాద్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాపట్ల 9866171296 సంప్రదించగలరు

# మహిళా శక్తి కి మారుపేరుగా నిలిచిన మాజీ ప్రధాని ఇందిరమ్మ ని ఆదర్శంగా తీసుకోవాలి

## బాపట్ల ఏ.వి.వి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి సత్యవతి



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 19: 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం బాపట్ల శాఖా గ్రంథాలయం నందు ఉదయం 10 గంటలకు మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ వి వి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి సత్యవతి, తెలుగు టీచర్ ఎం దుర్గ, భవాని పాల్గొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పి సత్యవతి మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథం పైపు నడిపీ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో తన తండ్రి నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రజల లో స్వతంత్ర కాంక్ష ను రగల్చడానికి కృషి చేశారన్నారు. తన చిన్నతనం నుంచి దేశభక్తి నరనరానా నింపుకున్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని, దేశంకోసం తన సర్వస్వాన్ని దారపోసిందని, దేశ మహిళా శక్తి కి, ధైర్య సాహసాలకు ఆమె ప్రతీక అని, అత్యంత ప్రతిభావం తమైన మహిళ గా దేశ ప్రధాని గా శ్రీ ఇందిరా గాంధీ చరిత్రపుటల్లో నిలిచిపోయారని, . దేశంలో పేదరికం, దారిద్ర నిర్మూలనకు ఆమె తీసుకున్న సంచలన నిర్ణయాలు నేటి పాలకులకు మార్గదర్శకంగా ఉన్నా యని, . బ్యాంకుల జాతీయం చేసి పేదవారికి అందు బాటులోకి తెచ్చారని వివరించారు. మహిళా శక్తికి మారుపేరుగా నిలిచిన మాజీ ప్రధాని ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకోవాలని, దేశ ప్రగతికి, నిరుపేదల అభ్యున్నతికి ఇందిమ్మ ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర ఉద్యమంలో తన తండ్రిని బ్రిటిష్ వారు అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు వానర సేన పేరుతో పిల్లలను ఏకం చేసి తనదైన శైలిలో ఉద్యమాన్ని నడిపిం చిందని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి సత్యవ తి కొనియాడారు. శ్రీమతి దుర్గా మాట్లాడుతూ బాలి కలు విద్యారంగంలో రాణించి వారి ఉన్నతకి మార్గాన్ని అన్వేషించుకోగలిగింది కేవలం గ్రంథాల యాలని, కావున ప్రతి ఒక్కరూ కూడా వారి ఖాళీ సమయాలలో గ్రంథాలయానికి వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించు కోవాలని తెలిపారు. భవాని మాట్లాడుతూ బాలిక లు ఎంతో ఆరోగ్య నియమాలు పాటిస్తూ మంచి పౌష్టికా హారం తీసుకొని వారి కుటుంబ సభ్యులందరికీ మంచి మార్గ నిర్దేశం చేయవలెనని తెలిపారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు.



పోటీలకు న్యాయనిర్ణేతలుగా జీ. వెంకటేశ్వ రరావు వ్యవహరించారు..ఈ పోటీలను గ్రంథాలయ అధికారి ఏ. శివాజీ గణేషన్ పర్యవేక్షించారు .ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ కు చెందిన ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు ,గ్రంథాలయ సిబ్బంది

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బిగ్ షాక్.. ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం..



అమరావతి :ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఆస్తుల జప్తునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన తనయుడు మోహిత్ రెడ్డి మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు చేపడుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం.. తాజాగా చెవిరెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి కోరింది. ఈ నేపథ్యంలోనే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే కేవీఎస్ ఇన్ ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరు మీద ఉన్న ఆస్తుల జప్తునకు కూడా ఆదేశాలు జారీ చేసింది.వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటుగా ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిందితుల ఆస్తులను జప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబసభ్యుల ఆస్తుల జప్తునకు సిట్ అనుమతి కోరగా.. ఏపీ ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీ నుంచి వెళ్లిన వాళ్లకు అన్యాయం జరుగుతోంది: ఏపీ మంత్రి



అమరావతి :తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శెట్టి బలిజలను ఓసీల్లో చేర్చి వారి జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఏపీలో కూడా శెట్టి బలిజల్ని ఓసీల్లో చేరుస్తారనే ప్రచారం జరుగుతోందని రెండు నెలల క్రితం మంత్రి ప్రస్తావించారు. అది వైఎస్సార్‌సీపీ నేతల అబద్ధపు ప్రచారమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్‌పై వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఏపీ మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓ సామాజిక వర్గాన్ని ఓసీల్లో చేర్చి అన్యాయం చేశారంటూ మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శెట్టి బలిజ సామాజికి వర్గానికి చెందిన కొందరు బంధువులు హైదరాబాద్ వెళ్లి స్థిరపడ్డారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో శెట్టి బలిజల్ని ఓసీల్లో చేర్చారన్నారు. ఈ క్రమంలో శెట్టి బలిజలు ఓసీలలో కలవడం వల్ల వారి జీవితాలు నాశనం అయ్యాయన్నారు. ఈ నిర్ణయంతో భావితరాల వారి భవిష్యత్ పాడైపోతాయన్నారు. ఏపీ మంత్రి చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో శెట్టి బలిజలు బీసీ కేటగిరిలో ఉన్నారు.. అయితే తెలంగాణలో మాత్రం ఓసీల్లో కలిపారు. ఈ క్రమంలోనే మంత్రి వాసంశెట్టి సుభాష్ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రి కూడా శెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.ఏపీలో కూడా రెండు నెలల క్రితం శెట్టిబలిజ బీసీ కులాన్ని ఓసీల్లో చేరుస్తున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై మంత్రి వాసంశెట్టి సుభాష్ క్లారిటీ ఇచ్చారు. శెట్టిబలిజలను ఓసీల్లో చేరుస్తున్నారనేది వైఎస్సార్‌సీపీ నేతల అబద్ధపు ప్రచారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రచారం ద్వారా కులాల మధ్య గొడవలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు.గీత వృత్తి చేసుకునే వారి గురించి మాట్లాడే అర్హత వైఎస్సార్‌సీపీ నేతలకు లేదన్నారు మంత్రి సుభాష్. కూటమి ప్రభుత్వం గీత వృత్తిదారులకు అండగా నిలుస్తుందని, వారికి మద్యం షాపుల్లో ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తోందని తెలిపారు. మద్యం షాపుల్లో, బార్లలో 10% వారికి కేటాయించినట్లు మంత్రి వివరించారు. వైఎస్సార్‌సీపీ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని, ఈ తప్పుడు ప్రచారంతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాజాగా తెలంగాణలో శెట్టిబలిజల్ని ఓసీల్లో చేర్చడంపై మంత్రి స్పందించారు.. మాజీ సీఎం కేసీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. దీంతో మరోసారి శెట్టి బలిజల అంశం తెరపైకి వచ్చింది.

# ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ



గుంటూరు,నవంబర్ 19 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో బుధవారం మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి కనుమూరి రాజలక్ష్మి, %జుఇ%పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రత్యేక మహిళా కోర్ట్ ముట్టినేని శివలీల,రీజినల్ ఇన్స్ట్రక్షన్ ఆఫీసర్ శ్రీమతి సునీత , గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ చేబ్రోలు నాగరాజ్య లక్ష్మి పాల్గొన్నారు. తదుపరి మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించడం జరిగింది. "స్త్రీ శక్తి " అంశం పై చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. తదుపరి విద్యార్థినులకు మెహందీ పోటీలను నిర్వహించడం జరిగినది.రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి రాజ్య లక్ష్మి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు గమనం లేదు అలాంటి స్త్రీ ఎక్కడైతే గౌరవింపబడతారో ఆ ప్రదేశం, రాష్ట్రం ఆ దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది చెప్పడం జరిగింది. శివ లీల మాట్లాడుతూ మ హిళలు అన్ని రంగాల్లో రాణించాలని మరియు ప్రతి విద్యార్థిని తప్పకుండా గ్రంధాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మరియు ఈ కాలానికి అనుగుణంగా డిజిటల్ గ్రంథా లయాలను ఉపయోగిం చుకోవాలని, గ్రంధాల యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజే శారు. సునీత మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని మనం చరిత్రలోకి వెళ్తే ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి అంతరిక్షంలోకి అడుగుపెట్టిన సునీత విలియమ్స్ సరోజినీ నాయుడు ఇందిరా గాంధీ మరి ముఖ్యంగా ఈ మధ్య జరిగిన వరల్డ్ మహిళల %%20 లో గెలిచిన ఉమెన్స్ టీం గురించి వారి యొక్క విజయాల గురించి విద్యార్థులకు తెలియజే శారు. నాగరాజ్య లక్ష్మి మాట్లాడుతూ కుటుంబం సమాజంలో గౌరవ స్థితికి వెళ్లాలంటే ఆ కుటుంబంలోని మహిళలు చైతన్యవంతులై ఉండాలని, ఆ స్థితికి రావాలి అంటే తప్పనిసరిగా మహిళలు విద్యావంతులై ఉండాలని పేర్కొన్నారు. మహిళలు చదువులో రాణించటం కొరకు ప్రభుత్వం వారు 33% రిజర్వేషన్ ఇచ్చి వారికి అండగా ఉంటుంది .కావున బాలికలు అందరు కూడా గ్రంథాలయాలకు వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని దేశంలో ఉన్నత స్థితికి వెళ్లిన మహిళల జీవిత చరిత్రను చదువుకొని వారి అడుగుజాడల్లో నడిచి సమాజంలో వారి కాళ్లపై వాళ్లు నిలబడి ఉన్నత స్థానంలో ఉండాలని పేర్కొన్నారు. గారు మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకొని అన్నిరంగంలో ముందంజలో ఉండాలని సూచించారు. తదుపరి విద్యార్థులచే గ్రంధాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ముఖ్య అతిథులు అందర్నీ కార్యదర్శి దుశాలువాతో సత్కరించడం జరిగినది. కార్యదర్శి మాట్లాడుతూ ఈ



మహిళా దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20.11.2025వ తేదీన సాయంత్రం 5:00గంటలకు బహుమతులు ఇవ్వబ డును. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు కందుల ఝాన్సీ లక్ష్మి గ్రంథాలయ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ బగళాముఖీ ఆలయానికి ఐ.ఎస్.ఓ ఇంటర్నేషనల్ అవార్డు



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శక్తి క్షేత్రాలలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి ఇంటర్నేషనల్ ఐఎస్ఓ 9001 అవార్డు రావడం బాపట్ల జిల్లాకే తలమానికమని ఈ అవార్డు తన చేతుల మీదుగా ఆలయానికి ఇవ్వటం తన అదృష్టంగా భావిస్తున్నానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ముందుగా వేద స్వస్తితో హైమ్ ఇంటర్నేషనల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో లండన్ ప్రధాన ఆఫీసుగా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో ఉన్నదని తమని సంప్రదించినవారి సమస్త వివరాలు తెలుసుకొని విచారణ జరిపి అన్ని విధాల యోగ్యమని తెలిసిన తర్వాతే అవార్డు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా చందోలు బగలాముఖి ఆలయం చరిత్ర ప్రసిద్ధిగాంచినదని దేశవ్యాప్తంగా ఆలయానికి విశేష పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలుసుకున్న తర్వాత ఈ సర్టిఫికెట్ ఇస్తున్నామని తెలియపరిచారు. ముందుగా ఆలయ మర్యాదలతో వేద ఆశీస్సులతో తొలుత శాసనసభ్యులు వారిని సత్కరించి వేద స్వస్తితో హైమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య ని సత్కరించి వారి వద్ద నుండి సర్టిఫికెట్ శాసనసభ్యులు స్వీకరించి ఆలయ ఈవో జి నరసింప ామూర్తికి అందజే స్తూ ఆలయానికి ఇంతటి పేరు ప్రఖ్యాతులు వచ్చు విధంగా కృషిచేసినం దులకు ఈవోని ప్రత్యేకంగా అభి నందించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలక మం డలి చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి, సభ్యులు కేతరాజు పట్టాభి రామారావు వక్కలగడ్డ ప్రసాదు, ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.



# కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం రైతుల తలసరి ఆదాయం పెంచడమే



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 19: బుధవారం బాపట్ల మండలం, ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం నందు స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ లతో కలసి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు రాయితీ పై విత్తనాలు పంపిణీ .90 శాతం రాయితీ పై బిందు సేద్యం పరికరాలు పంపిణీ ప్రకృతి వ్యవసాయం తో అధిక ఆదాయం ప్రభుత్వం అందించే రాయితీలు రైతులు ఉపయోగించుకోవాలి రైతుల కు అవసరమైన మేరకు ఎరువులు అందించము. ముఖ్యమంత్రి లక్ష్యం రైతుల ఆదాయం పెంచాలన్న దప్రకృతి వ్యవసాయం తో అధిక ఆదాయం 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభిస్తాం.వ్యవసాయ రంగాన్ని సాటిగా మార్చడమే ఈ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నదాత సుఖీభవ,పి యం కిషన్ పథకం ద్వారా సాగు చేసిన ప్రతి రైతుకు రూ. 20 వేలు,గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం రైతులకు ఎక్కువగా ఎరువులు పంపిణీ చేశాం,గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి పెండింగ్ పెట్టిన డబ్బులను ఈ ప్రభుత్వం అందజేసింది.ఏ రాష్ట్రంలో లేనటువంటి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించడం జరిగింది.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాము






రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM


# శ్రీ సత్యసాయి శత జయంతి, హాజరైన ప్రధాని మోదీ.. పుట్టపర్తికి తరలివచ్చిన ప్రముఖులు



అమరావతి :పుట్టపర్తిలో శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం జరిగే ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరై.. సాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారు. అంతేకాకుండా శ్రీ సత్యసాయి బాబా ఉత్సవాలకు దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందూల్కర్, ప్రముఖ నటి ఐశ్వర్యారాయ్ వంటి ప్రముఖులు కూడా హాజరయ్యారు. కాగా, 9 కేజీల బంగారంతో తయారు చేసిన బాబా ఉత్సవ మూర్తిని మంగళవారం వెండి రథంపై ఊరేగించారు.మంగళవారం (నవంబర్ 18) పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సత్యసాయిబాబా శివైక్యం తర్వాత జరుగుతున్న అదిపెద్ద వేడుకలకు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ప్రశాంతి నిలయానికి చేరుకుని.. సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని ప్రధాని దర్శించుకున్నారు. ప్రధాని మోదీ వెంట ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారు. ఆ తర్వాత హిల్ వ్యూ స్టేడియానికి మోదీ వెళ్లారు. దీంతో, హిల్ వ్యూ ఆడిటోరియం మొత్తం ఎస్‌పీజీ భద్రతా బలగాల ఆధీనంలోకి వెళ్లింది. కాగా, పుట్టపర్తిలోని సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు నేపథ్యంలో.. ప్రశాంత నిలయంతో పాటు చుట్టుపక్కల ఆలయాల భవనాలన్నీ రంగు రంగుల దీపాలతో అత్యంత సుందరంగా సిద్ధం చేశారు.ఈ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రంలో ప్రధాని మోదీతో పాటు ప్రముఖులందరూ ప్రసంగించారు. సత్యసాయి బాబాతో తమకున్న అనుబంధాన్ని, ఆయన చెప్పిన సందేశాలను పంచుకున్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన.. రూ. 100 నాణెం (%ూతీఱ ూఫ్త్రుఖ్రి ూఖఱ దీఖ్రుఖ్రి ఎశీఎ- ఎవఎశీతీఫ్ఱజవ =ం 100 ఎశీఱఅ%), 4 తపాలా బిళ్లలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు.సత్య సాయిబాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు ప్రముఖులు తరలివచ్చారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందూల్కర్, సినీనటి ఐశ్వర్యరాయ్ సత్యసాయి బాబా ఉత్సవాలకు హాజరయ్యారు. అనంతరం ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. కాగా, ఈ సందర్భంగా సచిన్ తెందూల్కర్‌ను మంత్రి నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో.. రథోత్సవ వేడుకను సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆర్‌జే రత్నాకర్ ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన వెండి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెండి రథంపై.. 9.2 కేజీల బంగారంతో తయారు చేసిన సత్యసాయి బాబా ఉత్సవ మూర్తిని.. పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. కాగా, ఈ శత జయంతి ఉత్సవాల్లో కళా జాతర బృందాలు విశేష ఆకర్షణగా నిలిచాయి.కాగా, నవంబర్ 22న జరిగే కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వస్తారని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ వెల్లడించారు. అదేరోజు సాయంత్రం జరిగే స్నాతకోత్సవానికి.. 23న జరిగే జయంతి వేడుకలకు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ హాజరవుతారని తెలిపారు

# ఎకరాకు రూ.23వేల పెట్టుబడి..

## ఏకంగా 40 బస్తాల వడ్లు పండించిన రైతు



అమరావతి : గుంటూరు జిల్లా రైతు ఆళ్ల మోహన్‌రెడ్డి వ్యవసాయంలో కొత్త ప్రయోగాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాగోలు-7034 అనే కొత్త వరి రకాన్ని సాగు చేసి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించారు. ఈ రకం తెగుళ్లను తట్టుకుని, నాణ్యతతో కూడిన పంటను అందిస్తుందని అధికారులు ప్రశంసించారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని రైతు, అధికారులు తెలిపారు. వ్యవసాయం చేయడం అంత సులభం కాదు.. పంట సాగు నుంచి అమ్మకం వరకు రైతులు ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొంటారు. పంటలకు సోకే తెగుళ్లు, వైరస్‌ల దెబ్బకు తక్కువ దిగుబడితో రైతులు నష్టపోతున్నారు.. ప్రకృతి వైపరిత్యాలను కూడా తట్టుకుని నిలబడటం అన్నదాతలకు కత్తిమీద సాములా మారింది. గుంటూరు జిల్లాకు చెందిన రైతు మాత్రం అలా కాదు.. తన పొలంలో కొత్త ప్రయోగాలు చేస్తున్నారు.. అధిక దిగుబడిని సాధిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. దుగ్గిరాల మండలం వీర్లపాలెం రైతు ఆళ్ల మోహన్‌రెడ్డి తన పొలాన్ని వ్యవసాయ పరిశోధనలకు ఒక ప్రయోగశాలగా మార్చారు. ఆయన 2017 నుండి ప్రతి సంవత్సరం కొత్త రకాల విత్తనాలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది లాంలోని రీసెర్చి విభాగం డైరెక్టర్ పాలడుగు సత్యనారాయణ ద్వారా రాగోలు-7034 అనే కొత్త రకం వరిని సాగు చేసి మంచి దిగుబడిని సాధించారు. ఆ పంట నాణ్యతను తెనాలి ఇంఛార్జ్ ఏడీఏ ఆర్.విజయ్‌బాబు ప్రశంసించారు.ఈ రాగోలు-7034 రకం చాలా నాణ్యమైనదన్నారు. ఈ కొత్త రకం వల్ల ఎరువుల ఖర్చు తగ్గి, పెట్టుబడి ఆదా అవుతుందని, తెగుళ్లు, దోమకాటు వంటి సమస్యలు కూడా లేవన్నారు. సాధారణ బీపీటీ రకాల కంటే ఈ రకం ఐదు రోజులు ఎక్కువ కాలం పడుతుందని రైతు మోహన్‌రెడ్డి చెబుతున్నారు. ఈ రాగోలు-7034 రకం సాగుకు ఎకరాకు ఖర్చు రూ.23000 కాగా.. 40 బస్తాలు దిగుబడి వచ్చింది. రైతు మోహన్ రెడ్డి గొర్రు, రొటోవేటరు వేసినందుకు రూ.3 వేలు ఖర్చు చేశారు. విత్తనాలు ఎద పెట్టినందుకు రూ.1600, ఎకరానికి విత్తనాలు రూ.1500 ఖర్చు అయ్యింది. పొలంలో కలుపు తీయించడానికి కూలీలకు రూ.2వేలు, ఎకరా పంట నూర్పిడికి రూ.2600 నుంచి రూ.3వేల వరకు అయ్యింది. రైతు మోహన్‌రెడ్డికి మొత్తం మీద ఎకరాకు రూ.22,950 వరకు ఖర్చైంది. ఎకరాకు దిగుబడి 40 బస్తాల వరకూ అయ్యింది. రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడి వస్తుందని మోహన్‌రెడ్డి, అధికారులు అంటున్నారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు పండగే.. ఎన్నాళ్లకెన్నాళ్లకు, నెరవేరబోతున్న కల

తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త. తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో శ్రీపాదం, అచ్యుతం సముదాయాల నిర్మాణం 75% పూర్తయింది. దాదాపు పదివేల మందికి వసతి కల్పించే ఈ ప్రాజెక్టుతో పాటు, అలిపిరి సమీపంలోనూ కొత్త వసతి సముదాయాలు నిర్మించాలని టీటీడీ నిర్ణయించింది. దీంతో భక్తుల వసతి సమస్యలు త్వరలో తీరనున్నాయి. ఈ రెండు సముదాయాలు అందుబాటులోకి వస్తే శ్రీవారి భక్తులకు గదుల సమస్యలు ఉండవని చెబుతున్నారు.తిరుమల శ్రీవారి భక్తులకు తీపికబురు.. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఎదుర్కొంటున్న వసతి సమస్యలు త్వరలోనే తీరనున్నాయి.. త్వరలో వసతి సౌకర్యం మెరుగుపడనుంది. తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో గోవిందరాజస్వామి సత్రాల స్థానంలో నిర్మిస్తున్న శ్రీపాదం, అచ్యుతం సముదాయాల పనులు 75% పూర్తయ్యాయి. ప్రధాన భవనం, గదుల నిర్మాణం పూర్తయినా, లోపలి ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల కల్పన పనులు మిగిలి ఉన్నాయి.తిరుపతి రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న గోవిందరాజస్వామి సత్రాల స్థానంలో కొత్తగా శ్రీపాదం, అచ్యుతం అనే రెండు సముదాయాలను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ప్రధాన భవనం, గదుల నిర్మాణం పూర్తయింది. అయితే గదులలోపల అవసరమైన ఏర్పాట్లు చేయడం, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం వంటి పనులు ఇంకా మిగిలి ఉన్నాయి.



ఈ పనులు చాలా ముఖ్యమైనవి.తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీపాదం, అచ్యుతం సముదాయాల్లో.. ఒక్కో భవనంలో తొమ్మిది అంతస్తులు నిర్మిస్తున్నారు. గదులు 532 చొప్పున 1,064 ఉన్నాయి. దాదాపుగా పదివేల మంది భక్తులకు వసతి కల్పించొచ్చు. రెండో అంతస్తులో రిసెప్షన్, అన్నదానం, వసతి కేంద్రాలు ఉంటాయి. మూడు, నాలుగు అంతస్తుల్లో 48 డార్మెటరీలు.. సుమారు 7,000 మందికి సరిపడా లాకర్ల ఏర్పాటు చేస్తున్నారు. 2024 మార్చి నెలలో పనులు ప్రారంభం అయ్యాయి.. ఏప్రిల్, 2026 నాటికి పూర్తి చేయాలని గడువు పెట్టుకున్నారు. ఈ రెండు సముదాయాల నిర్మాణానికి రూ.600 కోట్లు ఖర్చవుతోంది. వాస్తవానికి తిరుమలలో గదులు దొరకని భక్తులు తిరుపతిలోనే గోవిందరాజుల సత్రంలో గదులు తీసుకుంటారు. అయితే అక్కడా గదులు ఫుల్ అవుతున్నాయి.. ఈ క్రమంలో ఆ సత్రం స్థానంలో శ్రీపాదం, అచ్యుతం సముదాయాలను నిర్మిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నెరవేరబోతోంది. ఇక గదుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు అంటున్నారు. దాదాపు 10వేలమందికి గదులు అందుబాటులోకి వస్తాయంటున్నారు. తిరుమలలో గదులు దొరకని భక్తులు తిరుపతిలో గదులు తీసుకునే వెసులుబాటు ఉంటుంది.అంతేకాదు టీటీడీ ఇటీవల మరో కీలక నిర్ణయం తీసుకుంది. అలిపిరి సమీపంలో కూడా భక్తుల కోసం మరికొన్ని వసతి సముదాయాలను నిర్మించాలని నిర్ణయించారు. తిరుమలలో వసతి గదులు సరిపోవడం లేదు.. కొత్తగా అక్కడ సముదాయాలు నిర్మించలేని పరిస్థితి. ఈ క్రమంలో అలిపిరికి సమీపంలో వసతి సముదాయాలను నిర్మిస్తే ఇబ్బందులు లేకుండా పోతాయని భావిస్తున్నారు. అందుకే టీటీడీ పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ఈ వసతి సముదాయాలపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు టీటీడీ అధికారులు. మొత్తం మీద టీటీడీ వసతి గదుల విషయంలో ఇబ్బందుల్ని తొలగించే పనిలో ఉంది.

# పిల్లలు ఆడుకునే నోట్ల కట్టలతో కిడ్నాపర్లకు షాకిచ్చిన మహిళ.. ఈమె తెలివికి!

విశాఖపట్నం: విశాఖపట్నంలో నగదు వివాదంలో కిడ్నాప్‌కు గురైన ప్రమీల, తెలివిగా తప్పించుకుని పోలీసులను ఆశ్రయించారు. డబ్బులు ఇస్తానని చెప్పి ఇంటికి తీసుకువచ్చిన కిడ్నాపర్లకు, పిల్లలు ఆడుకునే డబ్బుల కట్టలను ఇచ్చి, వారు లెక్కపెడుతున్న సమయంలో తప్పించుకున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా తీసుకున్న డబ్బులు చెల్లించలేకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నం పీఎంపాలెంలో నగదు లావాదేవీల వివాదంలో కిడ్నాప్‌కు గురైన కె. ప్రమీల కేసులో ఆసక్తికర విషయాలు బయటపకొచ్చాయి. ప్రమీల కిడ్నాపర్ల నుంచి తెలివిగా తప్పించుకుని పోలీసులను ఆశ్రయించారు. నిందితులు ఆమెను గోపాలపట్నంలోని తమ ఇంటికి తీసుకెళ్లి చితకబాదిన తర్వాత.. డబ్బులు ఇస్తానని చెప్పడంతో ఆదివారం రాత్రి పీఎంపాలెంలోని ఆమె నివాసానికి తీసుకువచ్చారు. అక్కడ పిల్లలు ఆడుకునే డబ్బుల కట్టలను వారికి ఇచ్చి, వారు లెక్కపెడుతున్న సమయంలో తప్పించుకుని సోమవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ జరిగిన తీరును ప్రమీల పోలీసులకు వివరించారు. తనను అపహరించిన వారు డబ్బుల కోసం వేధించారని, ఆ క్రమంలోనే తన ఇంట్లోకి వచ్చి పిల్లలు ఆడుకునే నగదు కట్టలను వారికి ఇచ్చానని తెలిపారు. ఆ డబ్బులను వారు లెక్కిస్తున్న సమయంలోనే తాను అక్కడి నుంచి తప్పించుకున్నానని వివరించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం సంకిలికి చెందిన ప్రమీల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఆమె విశాఖపట్నం పీఎంపాలెం ఆఖరిబస్టాప్ దరి దగ్గర కుటుంబంతో కలిసి ఓ అపార్టుమెంట్లో నివాసం ఉంటు న్నారు. ఆమె 2018లో గోపాలపట్నానికి చెందిన పవన్‌కుమార్, మరికొందరు దగ్గర భూముల కొనుగోలు చేసేందుకు డబ్బులు తీసుకున్నారు. ఆ భూమికి సంబంధించి ఇబ్బందులు ఎదురవ్వడంతో తీసుకున్న డబ్బుల్ని తిరిగి ఇవ్వలేకపో యారు. ఈ క్రమంలో ఆమె డబ్బులు చెల్లించలేక 2023లో తన తండ్రి పేరు మీద సొంత ఊరిలో ఉన్న 70 సెంట్ల భూమిని డబ్బులు తీసుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు.ప్రమీల ఇంకా రూ.15 లక్షలు వారికి చెల్లించాల్సి ఉండగా.. ఆమె 15 నెలల గడువు కోరారు. అయితే ఆమె గడువు ముగిసినా డబ్బులు ఇవ్వలేదనే కోపంతో పవన్ కుమార్ మరికొందరితో కలిసి పీఎంపాలెంలోని ప్రమీల ఇంటికి వెళ్లారు. తామిచ్చిన డబ్బుల్ని వెనక్కు ఇవ్వమని డిమాండ్ చేశారు. తన దగ్గర డబ్బులు లేవని ప్రమీల చెప్పడంతో.. పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇదే విషయం చెప్పమని ఒత్తిడి చేశారు. ఆమెను తీసుకుని కారులో గోపాలపట్నంలోని పవన్ ఇంటికి తీసుకెళ్లి బంధించారు. ప్రమీలను తీవ్రంగా కొట్టడంతో దెబ్బలు భరించలేక.. తన ఇంటికి వస్తే డబ్బులు ఇస్తానని చెప్పారు. ఆమెను పీఎంపాలెంలోని ఇంటికి తీసుకెళ్లగా ఆమె పిల్లలు ఆడుకునే డబ్బుల కట్టల్ని వారికి చాకచక్యంగా తప్పించు కున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో ఆమెను కిడ్నాప్ చేసిన ఐదుగుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం మీద విశాఖపట్నం మహిళ సమయ స్ఫూర్తితో ఆలోచించి.. కిడ్నాపర్ల చెర నుంచి బయటపడ్డారు. ఈ వ్యహారం ఇవాళ బయటపడింది.




# సచిన్‌కు సత్యసాయి బాబా స్పెషల్ గిఫ్ట్.. 2011 వరల్డ్ కప్ గెలవడానికి అదే కారణం..!

అమరావతి : పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు సచిన్ తెందూల్కర్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సచిన్ తెందూల్కర్ ఆసక్తికర విషయం పంచుకున్నారు. 2011 వరల్డ్ కప్ సమయంలో సత్యసాయి బాబా ఓ స్పెషల్ గిఫ్ట్ పంపించారని చెప్పారు. అది తనలో స్ఫూర్తి నింపి.. వరల్డ్ గెలిచేందుకు దోహదం చేసిందని గుర్తుచేసుకున్నారు. అంతేకాకుండా శ్రీ సత్యసాయి బాబా చేసిన సేవలను కొనియాడారు.శ్రీ పుట్టపట్టి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. సత్యసాయి సన్నిధిలో బుధవారం జరిగిన ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ వంటి ప్రముఖులు హజరయ్యారు. ప్రశాంతి నిలయంలోని సత్యసాయి బాబా సమాధిని దర్శించుకున్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సచిన్ తెందూల్కర్ ఆసక్తికరమైన విషయాలు గుర్తుచేసుకున్నారు. ఎవ్వరినీ ఎప్పుడు జడ్జ్ చేయొద్దని.. వారిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలని బాబా చెప్పేవారని తెలిపారు. ఇలా చేయడం వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయని చెప్పారన్నారు.సచిన్ తెందూల్కర్.. 2011 వరల్డ్‌కప్ సమయంలో జరిగిన ఓ సంఘటనను గుర్తుచేసుకున్నారు. వరల్డ్ కప్ సమయంలో భావోద్వేగాలు అధికంగా ఉండేవని.. అప్పుడు తాము బెంగళూరులో ఉన్నామని చెప్పారు. ఆ సమయంలో సత్య



సాయిబాబా తనకు ఫోన్ చేసి మాట్లాడారని.. ఆ తర్వాత ఒక పుస్తకం కానుకగా పంపించారని తెలిపారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని సచిన్ వెల్లడించారు. ఆ ఏడాది వరల్డ్ కప్ ట్రోఫీని కూడా తాము గెలుచుకున్నట్లు చెప్పిన సచిన్.. అది తనకు గోల్డెన్ మూమెంట్ అని పేర్కొనడం గమనార్హం. అంతేకాకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించేందుకు సత్యసాయి బాబా పాటుపడ్డారని చెప్పారు.పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్న ప్రధాని మోదీ.. సత్యసాయి బాబా భౌతికంగా మన దగ్గర లేకున్నా.. ఆయన ప్రేమ మన తోనే ఉందని చెప్పారు. సత్యసాయి బోధనలు ఎంతోమందికి మార్గం చూపించాయని అన్నారు. ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబం భావన.. బాబాది అని వెల్లడించారు. విశ్వశాంతి, విశ్వసేవను, మనిషి జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారన్నారు. “అందరినీ ప్రేమించాలి. అందరికీ సేవ చేయాలి. ఇదే బాబా నినాదం. గుజరాత్‌లో భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించింది. పేదవాళ్లకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ముందుంటుంది. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారు” అని నరేంద్ర మోదీ చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడిని ఏపీ సీఎం చంద్రబాబు.. ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం శ్రీ సత్యసాయి బాబా అని అన్నారు. లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్.. హర్ట్ నెవర్ అనేది సత్యసాయి నినాదమని చెప్పారు. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో.. ఆయన శతజయంతి వేడుకలు జరుగుతున్నాయన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి దాన్నే.. ఆయన బోధించారని, ఆచరించారని.. ఫలితం చూపించారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక శ్రీసత్యసాయి బాబా చెప్పిన మాటలు తాను ఎప్పటికీ మర్చిపోలేనని ప్రముఖ నటి ఐశ్వర్యరాయ్ తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి చెప్పిన ఐదు విధానాలను ఇప్పటికీ తాను పాటిస్తానన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# హైదరాబాద్ మెట్రో విస్తరణ..

## వచ్చే ఏడాది మార్చి లోపే, కేంద్రమంత్రి కీలక ప్రకటన



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిధులు భరించేలా ఆలోచిస్తున్నాయని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. కొత్తగా 160 కిలోమీటర్ల మెట్రో లైన్ల ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, మార్చిలోపు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇక పొరుగు రాష్ట్రం ఏపీలోని విశాఖ, విజయవాడ మెట్రోలపై కూడా పరిశీలన ఉంటుందని, అమరావతి అభివృద్ధికి నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును పూర్తి చేయడానికి, విస్తరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యయాన్ని చెరి సగం ( 50:50 ) భరించే దిశగా ఆలోచిస్తున్నట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన నైరుతి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, అధికారుల ప్రాంతీయ సమావేశం అనంతరం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో కొత్తగా మరో 160 కిలోమీటర్ల వరకు మెట్రో లైన్ నిర్మించాలనే ప్రతిపాదనలు కేంద్రానికి అందాయని చెప్పారు. ఇందులో ఎక్కడెక్కడ సాధ్యమనే విషయాలను పరిశీలించి, ఏ మేరకు మెట్రో లైన్‌లను మంజూరు చేయాలనేది మార్చిలోపు కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని ఖట్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీతో కలిసి మెట్రోను చేపట్టిందని తెలిపిందన్నారు. తాజాగా, ఎల్ అండ్ టీ నుంచి ప్రాజెక్టును స్వాధీనం చేసుకునేందుకు సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. కాదా, తదుపరి దశలో, మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు వ్యయాన్ని సమానంగా భరించి మెట్రోను పూర్తి చేసే దిశగా ఆలోచిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో నిర్మించాలనే డిమాండు ఉంది. ఈ డిమాండ్లను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు. ఏపీలో అమరావతి బృహత్తర నగరంగా ఎదగాల్సి ఉందని.. ఇప్పుడున్న విస్తీర్ణం మేరకు అమరావతిని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపైనే కేంద్రం ఆలోచిస్తోందన్నారు. ఇందుకు కావాల్సిన నిధులు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, దాద్రానగర్ హవేలీ, దమన్ దీవ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి ఖట్టర్, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపై మార్చిలోపు నిర్ణయం తీసుకొని ప్రాజెక్టును పట్టాలెక్కిస్తామని అన్నారు.

# తెలంగాణలో భయంకరమైన చలి..

## ఈ జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు, హెచ్చరికలు జారీ



హైదరాబాద్: తెలంగాణలో చలి చంపేస్తోంది! చాలా జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొమురంభీం జిల్లాలో 7.4 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు, రాబోయే రోజుల్లో మరింత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. పొగమంచుతో పాటు చలిగాలులు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు జారీ చేశారు.తెలంగాణలో చలి తీవ్రత పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. చాలా ఏరియాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంగళవారం ఉదయం అత్యల్పంగా కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ సిర్పూర్‌లో 7.4 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇక వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాల్లో 8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలో 8.8 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో 9 డిగ్రీల సెల్సియస్, హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో 12 డిగ్రీల సెల్సియస్, హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో 10, కంటోన్మెంట్ 11.2, మారేడ్‌పల్లి 11.5, కుత్బుల్లాపూర్ 12, గచ్చిబౌలి 12 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రెండు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో కూడా రాత్రి ఉష్ణోగ్రతలు 7 డిగ్రీల సెల్సియస్ నుంచి 11 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందన్నారు.తెలంగాణతో పాటు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, విదర్భలోని కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, కొమురంభీం, సంగారెడ్డి, వికారాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు.ఇక నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా నవంబర్ 17 వరకు తమిళనాడు, కేరళ, మాహే, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. హైదరాబాద్ శివారు ప్రాంతాలతో సహా పలు ప్రాంతాల్లో ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్మే అవకాశం ఉందన్నారు. చలి, వేడి మధ్య ఈ ఉష్ణోగ్రత వ్యత్యాసం ప్రజల దైనందిన జీవితంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలిగాలుల తీవ్రత పెరిగినందున, ప్రజలు వెచ్చని దుస్తులు ధరించాలని చెబుతున్నారు.

# రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు..

## ఈ ప్రాంతాల్లో జోరుగా రహదారుల పనులు, 80 శాతం పూర్తి



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రహదారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ. 365 కోట్లతో 148.5 కిలోమీటర్ల బీటీ పనులు జరుగుతున్నాయి. వీటిలో 80 శాతం పూర్తయ్యాయి. పలు కీలక రహదారుల విస్తరణ, కొత్త బీటీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ భారీగా నిధులు కేటాయించింది. ముఖ్యమంత్రి రేవంత్ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. రోడ్లు, భవనాల శాఖ పరిధిలోకి వచ్చే మొత్తం 148.5 కిలోమీటర్ల బీటీ పనులకు గాను రూ. 365 కోట్లు మంజూరు చేసింది. ఈ పనుల్లో ఇప్పటికే 80 శాతం పూర్తవగా.. మిగిలిన 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. కొడంగల్ మండలం రావల్‌పల్లి నుంచి దౌల్తాబాద్ వరకు ఉన్న 8 కిలోమీటర్ల రహదారిని నాలుగు వరుసల రోడ్డుగా మార్చేందుకు రూ. 40 కోట్లు కేటాయించారు. ఈ పనులు ప్రస్తుతం చురుకుగా కొనసాగుతున్నాయి. దౌల్తాబాద్ మండలం కుదురుమల్ల నుంచి దోమ మండలం దాదాపూర్ వరకు 17 కిలోమీటర్ల రహదారిని రూ. 50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. అలాగే దుద్యాల మండలం హస్నాబాద్ నుంచి పెద్దనందిగామ మీదుగా దౌల్తాబాద్ మండలం నీటూర్ సరిహద్దులోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి కలిపే 10.3 కిలోమీటర్ల రోడ్డు పనులకు రూ. 26 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ పనులు కూడా దాదాపు 80 శాతం పూర్తయ్యాయి.హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఉన్న లింగన్‌పల్లి నుంచి దుద్యాల వరకు 11 కిలోమీటర్ల దూరం రూ. 28 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటితో పాటుగా జాతీయ రహదారి నుంచి అంగడిరైచూర్, అన్నారం, టేకుల్‌కోడ్ మీదుగా రుద్రారం వరకు రూ. 33 కోట్లతో డబుల్ రోడ్డు పనులు నడుస్తున్నాయి. పర్సాపూర్ నుంచి పాత కొడంగల్ వరకు 4 కిలోమీటర్ల రోడ్డు పనులను రూ. 11 కోట్లతో చేపడుతున్నారు. దౌల్తాబాద్ మండలం నందారం నుంచి గుండ్లకుంట జంక్షన్ వరకు, బొంరాస్‌పేట మండలం బాపల్లి నుంచి దోమ మండలం బడెంపల్లి వరకు 12.6 కిలోమీటర్ల దూరం కోసం రూ. 30 కోట్లతో పనులు జరుగుతున్నాయి.రూ. 10 కోట్లతో బొంరాస్‌పేట మండలంలో, నందారం వద్ద వంతెనల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయి. ప్రత్యేక అభివృద్ధి నిధులు ద్వారా వేసిన మట్టి రోడ్ల స్థానంలో ఊరకుంటతండా, సంగాయిపల్లి, పలుగురాళ్లతండా, జీడిగడ్డతండాలకు కొత్తగా బీటీ రోడ్లు నిర్మిస్తున్నారు. మరోవైపు కొడంగల్ పురపాలికలోని ముఖ్యమంత్రి నివాసం నుంచి శ్రీవారి ఆలయం వరకు 2 కిలోమీటర్ల దూరం కోసం అత్యధికంగా రూ. 60 కోట్లు కేటాయించినప్పటికీ.. ఈ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. కొడంగల్ ఆర్‌అండ్‌ఆర్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పాత రోడ్లతో పాటు కొత్తగా మంజూరైన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

# పేదరికంతో కొడుకు ఆకలి చావు.. అంత్యక్రియలకు డబ్బు లేక శ్మశానంలో ఏడుస్తూ తండ్రి, ఎంత విషాదం

హైదరాబాద్: మహబూబ్‌నగర్‌లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కడుపు నిండా తిండి లేక, అనారోగ్యంతో దివ్యాంగుడైన కుమారుడు మరణించడంతో అంత్యక్రియలకు డబ్బుల్లేక తండ్రి మృతదేహాన్ని భుజాన వేసుకుని శ్మశానానికి వెళ్లాడు. సాయం చేసే వారు లేకపోవటంతో ఐదు గంటల పాటు శ్మశానంలోనే ఏడుస్తూ ఉండిపోయాడు. స్థానికుల సాయంతో ఓ స్వచ్ఛంద సంస్థ ఆదుకోగా.. ఆ తండ్రి పడిన ఆవేదన అందరినీ కంటతడి పెట్టించింది.పేదరికం ఎంత దారుణంగా ఉంటుందో, మనిషిని ఎలాంటి నిస్సహాయ స్థితిలోకి నెడుతుందో తెలియజేసే హృదయవిదారక ఘటన మహబూబ్‌నగర్‌లో చోటుచేసుకుంది. కడుపు నిండా తిండి లేక అనారోగ్యానికి గురై దివ్యాంగుడైన కుమారుడు మరణించగా.. ఆ బిడ్డ అంత్యక్రియలకు సైతం చిల్లిగవ్వ లేని తండ్రి కొడుకు మృతదేహాన్ని భుజాన వేసుకొని శ్మశానానికి వెళ్లిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే.. బాలరాజు అనే వ్యక్తి స్థానికంగా ఒక పత్తి మిల్లులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.అయితే ఏడాది కిందట మిల్లు మూతపడటంతో బాలరాజు ఉపాధి కోల్పోయాడు. దీంతో వారి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. తరచూ భార్యతో గొడవలు జరిగేవి. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు హరీశ్ (8) పుట్టుకతోనే అవయవ లోపం, మానసిక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుడు. భర్తకు సంపాదన లేకపోవడంతో భార్య చిన్న కుమారుడిని తీసుకొని ఆరు నెలల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి బాలరాజు.. దివ్యాంగుడైన పెద్ద కుమారుడి ఆలనాపాలనా చూసుకుంటూ ఒక హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సరిగా తిండి దొరకకపోవడం, పచ్చ కామెర్లతోతానూ అనారోగ్యానికి గురికావడంతో బాలరాజు తన కుమారుడికి సరైన వైద్యం, ఆహారం అందిం చలేకపోయాడు. నాలుగు రోజులుగా కేవలం నీరు తాగి మాత్రమే బతుకుతున్నామని బాలరాజు వాపోయాడు. ఈ నేపథ్యంలోనే సోమవారం హరీశ్ తీవ్ర అనారోగ్యంతో మృతిచెందాడు. తన చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో.. కుమారుడి మృతదేహాన్ని భుజాన వేసుకొని ప్రేమ్‌నగర్ శ్మశానవాటికకు వెళ్లాడు. అంత్యక్రియలు పూర్తి చేయడానికి డబ్బు లేక మధ్యాహ్నం 2 గంటల నుంచి హరీశ్ మృతదేహాన్ని తన ఒడిలో పెట్టుకొని రోధిస్తూ సాయం కోసం ఐదు గంటలపాటు ఎదురుచూశాడు. బాలరాజు పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే జడ్చర్లకు చెందిన వీఆర్ స్వచ్ఛంద



సంస్థ ప్రతినిధులకు సమాచారం అందించారు. సంస్థ ప్రతినిధి ప్రవీణ్, వాలంటీర్లతో కలిసి సాయంత్రం 7 గంటల ప్రాంతంలో శ్మశానవాటికకు చేరుకున్నారు. వారు పొక్లెయిన్‌తో గుంత తీయించి హరీశ్‌కు అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి, కొడుకు ఆకలి బాధ, నిస్సహాయత కళ్లారా చూసిన స్థానికులు, వాలంటీర్లు చలించిపోయారు. కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బు లేని స్థితిలో ఒక తండ్రి పడిన ఆవేదన ఆ ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నింపింది.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్.. కొత్త పథకంతో కోటి మందికి లబ్ధి, ముందుగా వీరికే..!

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా 'ఇందిరమ్మ చీరల' పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. కోటి మంది మహిళలకు ఉచితంగా చీరలు అందించే ఈ పథకం ద్వారా వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. తెలంగాణ మహిళలకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పాలన బలహీన వర్గాలకు సువర్ణ అధ్యాయమని, ఆమె పరిపాలన ఒక మోడల్ అని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో 'ప్రజాపాలన' అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలనే ఉద్దేశంతోనే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని



నిర్ణయించామని వెల్లడించారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ జయంతి రోజు అయిన నేడు ప్రారంభించి డిసెంబర్ 9 వరకు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పంపిణీ చేయనున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు.చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేస్తామని మొత్తం కోటి చీరలను రెండు విడతలుగా అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకొని ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాలని ఆయన పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు, ఆర్థిక ఉన్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని విమర్శిస్తూ.. తమ ప్రభుత్వం మొదటి విడతగా రూ. 22,500 కోట్ల వ్యయంతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ప్రకటించారు.మహిళలకు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించామని, ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలనే యజమానులను చేశామని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరా గాంధీ భూ సంస్కరణలతో పేదలకు భూపంపిణీ చేశారని.. ప్రపంచ దేశాల బెదిరింపులకు భయపడకుండా పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని సీఎం గుర్తు చేశారు. రాజకీయాల్లోనూ మహిళలకు తమ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పిస్తోందని ఆయన అన్నారు.

# "US Senate Slashes NRI Remittance Tax to 1%"



In a significant development for NRIs in the United States, the remittance tax on goods sent by their relatives from India has been capped at 1%. Initially set at 5% in the One Big Beautiful Bill, this reduction is part of the draft bill. Additionally, payments made using US-issued debit and credit cards are exempt from this tax. The tax will only apply when cash, money orders, or cashier cheques are used.The draft Bill from the US Senate also includes exemptions for transfers made through bank accounts and other financial institutions. According to the Senate proposal, the remittance tax will be enforced only on qualifying transfers conducted after December 31, 2025. This decision comes after a proposed 5% remittance tax on funds sent by Indians in America to their relatives in India was introduced in May this year.The imposition of a remittance tax has caused concern among millions of Indians residing in the US. It is estimated that they would face a tax burden of USD 1.6 billion annually due to this levy. The Bill specifies that the tax applies to all citizens, including H1B visa holders and Green Card holders, while American citizens are exempted.The Big Beautiful Bill had already passed through both the House of Republicans and the Senate. By the time it reached the House of Republicans, the tax rate was reduced to 3.5%, and upon reaching the Senate, it was further lowered to 1%. On May 22, the Bill was pushed through the House of Representatives with a narrow majority vote of 214-215.In the Senate, it passed with a slim margin of 51-49 votes. Notably, two Republicans voted against it despite their party being in power. Several Republicans have expressed opposition to various aspects of the Bill, including medical aid policy changes, reductions in food coupons, and a USD 3.8 trillion tax concession.This legislative move has sparked debates within political circles and among affected communities about its implications and fairness. The adjustments made during its passage reflect ongoing negotiations and compromises within Congress.As these changes unfold, stakeholders continue to assess their potential impact on financial transactions between India and America. The reduction in remittance tax is seen as a relief for many NRIs who rely on sending goods back home.

# NRIs in the US: Voices Against Discrimination and Exclusion

Non-resident Indians in the United States are voicing concerns over perceived discrimination and mistreatment. Many feel disheartened by their experiences in a country they once admired. Reports of forced deportations and arrests have added to their grievances, highlighting the challenges faced by this community.An Indian employee shared his experience on Reddit, revealing workplace discrimination due to his accent. The 32-year-old recounted an incident where a colleague asked him to stop speaking in meetings because his accent was difficult to understand. This left him feeling insulted and dismissed, despite having worked with the same client for nearly a year without prior complaints.The Reddit post sparked discussions about accents and workplace etiquette. Many users shared similar experiences, emphasizing the need for better understanding and inclusivity in professional environments. The incident highlights the broader issue of cultural differences impacting workplace dynamics.In another instance, Runjhun Misra, known online as 'The Wicked Vegetarian,' expressed her frustration over being excluded at a work event due to her dietary preferences. Based in San Francisco, she was excited when her office announced lunch would be provided, only to find no vegetarian options available.Runjhun shared her experience on Instagram, describing how she encountered a variety of sandwiches catering to different dietary needs except vegetarian. She questioned why vegetarians are often overlooked and cited difficulties in finding plant-based foods in the US. Her video resonated with many who face similar challenges.She was told she could make a vegetarian sandwich by removing meat layers from the bread slices, which further irritated her. This incident underscores the lack of consideration for diverse dietary needs in some workplaces.These incidents reflect broader struggles faced by NRIs in the US. What was once seen as an appealing destination now presents numerous challenges for many Indians living abroad. The experiences shared by these individuals highlight ongoing issues of discrimination and exclusion that need addressing.The stories of these individuals have sparked conversations about inclusivity and respect for diversity in workplaces and beyond. As more people share their experiences, it becomes clear that there is a need for greater awareness and sensitivity towards different cultures and lifestyles.

# Indian Origin Mayor Eats With Hands: US Explodes!




It is an established predicament that it is very common in Indian culture for people to eat food with their hands. This tradition is followed in several Asian countries and is unexcepted practice here as opposite to the western culture where cutlery is mandatory to eat food. However, in the case of New York, incoming Mayor Zohran Mamdani, this is turning out to be a topic of discussion. Incidentally, this Republican candidate who is likely to take charge as the mayor of New York City very soon after having emerged in the primary race is now in the heated debate.Reportedly a video of Indian origin, upcoming mayor of New York City, eating rice with his hands has gone viral on social media and there have been several negative comments on the same. Several politicians and Western activists have been pointing out that the possible upcoming mayor of New York City eating food with his hands is unsanitary and sends the wrong signal to the Republic.A few extremists are pointing out that it is not a part of the western culture to eat food with hands, and they are pointing out that this Indian origin Mayor could cause severe troubles if he holds a position of power.Zohran Might not have expected this huge backlash over the fact that he was eating food with his hands, which is a part and parcel of the Indian tradition. But nevertheless, social media is an unforgiving place, and they have several comments about him, eating food with his hands as westerners are calling it unhygienic and unsanitary.

# New Party In USA? What's Elon Musk's Plan?



Roughly a year ago, it can be noted that billionaire Elon Musk was an integral part of the Donald Trump presidential campaign in the United States of America. But cut to today, the two of them are in absolute pathetic terms as there is a complete fallout between these two powerful individuals.It has reached a point where Elon has pointed out that he is contemplating the idea of launching his own political party in the United States of America.Elon has announced that there is the need to create a new political discourse in the United States, apart from the existing Republican and Democratic parties.While Trump is preparing to impose the new "Big Beautiful Bill", here's what Musk had to say about the same."If this insane spending bill passes, the America Party will be formed the next day. Our country needs an alternative to the Democrat-Republican uniparty so that the people actually have a VOICE."Elon Musk's post reflects frustration with a $5 trillion debt ceiling increase in the Senate's "Big, Beautiful Bill," a figure 25% higher than the House's $4 trillion proposal, driven by provisions like a permanent standard deduction expansion and a $2,200 child tax credit, as reported by NPR on June 28, 2025, amid debates over fiscal responsibility post-Trump's election.It is evident that Elon is completely opposing this new bill proposed by Trump, which is likely to be passed in the Senate at all costs. This has triggered him to announce his potential plan to launch a new political party in America.

# P*rn Consumption: What's India's Rank!




Thanks to the internet revolution, there is a huge spike in the consumption of p*rn demographic across the globe. Even India is a part of this revolution as this Indian market has extreme population metric that would largely contribute to the consumption meters.In this context, India ranks among the top countries in the world when it comes to porn consumption. While the United States and the United Kingdom lead with the highest number of users and longest viewing times, India stands in third place.One of the main reasons is India's large population, which naturally results in higher internet traffic even on adult websites. Despite strong cultural and moral restrictions, and government efforts to block or limit access, many people continue to watch porn regularly.This trend raises several concerns. It reflects changing social behaviors and a growing dependence on virtual content, especially among younger audiences.It also appears to be linked with rising cases of illegal relationships, marital conflicts, and divorces. Many couples face trust issues, arguments, or misunderstandings that stem from unrealistic expectations developed by watching such content.While watching adult content is a personal choice, the increasing dependence on it and its impact on real-life relationships is troubling. This situation calls for open discussions, better education about relationships, and emotional health.

# Alarming Trend: 200,000 people give up Indian citizenship!




It has become increasingly common for the Indian population to travel abroad for better employment and education of opportunities, and the trend is not likely to slowdown in the near future. In fact, we are witnessing alarming levels of Indians giving up their Indian citizenship.In 2024, 2,06,378 Indians gave up their Indian citizenship, according to the Ministry of External Affairs. Although slightly lower than the numbers in 2023 (2.16 lakh) and 2022 (2.25 lakh), this still shows a large number of people leaving Indian citizenship behind. From 2019 to 2024, over 10 lakh Indians have officially renounced their citizenship.The main reason for this is that India does not allow dual citizenship. So, when Indians become citizens of another country like the U.S., Canada, Australia, the U.K., or Germany, they must legally give up their Indian passport. Many people are choosing to settle abroad for better jobs, education, and quality of life.To surrender Indian citizenship, people apply online. Their documents are checked, and if everything is fine, a renunciation certificate is issued within 60 days. Once citizenship is given up, they lose rights like voting or holding government jobs in India.However, many of them apply for OCI (Overseas Citizen of India) cards, which let them travel and stay in India without a visa. This growing trend highlights how global opportunities are pulling many Indians to settle abroad, even if it means giving up their official Indian identity.

# How Palantir's AI Powers U.S. Immigration and National Security Operations




Palantir Technologies is a software company. It plays a big role in U.S. government operations. The company helps with some of the country's most important and sensitive tasks. Its software is used in areas like military intelligence and immigration enforcement. It has been quietly shaping decisions that affect millions of people.Palantir is not just another tech startup. It was founded in 2003. The company had early support from In-Q-Tel, which is the CIA's investment arm. Palantir made a name for itself by helping U.S. intelligence agencies make sense of large, complex data. The company created software platforms like Gotham, Foundry, Apollo, and AIP (Artificial Intelligence Platform). These platforms combine data from different sources. They help users spot patterns and make decisions quickly.One government analyst explained that Palantir does more than just analyze data. It turns data into actionable information.Palantir is used by U.S. Immigration and Customs Enforcement (ICE). Specifically, ICE's Homeland Security Investigations (HSI) unit uses Palantir's Investigative Case Management (ICM) system. This software helps track potential threats, criminal activities, and immigration violations. It combines data from social media, criminal records, visa applications, and travel history.It tracks relationships between people, addresses, employers, and organizations.It alerts agents about suspicious behavior or inconsistencies.However, Palantir is not used by USCIS, the agency that handles visa and green card applications. It also doesn't play a role in visa interviews at U.S. consulates. The software is mainly used for investigations and enforcement, not for processing benefits.There is no confirmed contract linking Palantir to Customs and Border Protection (CBP) at ports of entry. However, experts believe its tools may support intelligence-gathering and border security efforts. One former DHS consultant described Palantir's technology as a "digital crystal ball." This means officials can run "what if" scenarios before making decisions.Palantir's Artificial Intelligence Platform (AIP) is its latest product. It combines big data with large language models, the same technology used in tools like ChatGPT. AIP allows users to Ask natural language questions like, "Which H-1B employers are under federal scrutiny?"Simulate the results of actions, such as deportations or security alerts.Use AI assistants to generate reports, identify risks, and suggest next steps.This creates an AI-powered command center that is used by military leaders, hospital managers, and government agents.Palantir has attracted attention from civil rights groups. Organizations like the ACLU have raised concerns about the software. They worry that Palantir's tools could lead to mass surveillance and targeted profiling, especially in immigration matters. Palantir insists that its software is ethical. The company says it follows strict privacy controls and human oversight. However, as Palantir expands into industries like healthcare and finance, many wonder where the line between security and surveillance lies.alantir's stock (PLTR) has grown significantly in 2025. The company has crossed a -$100 billion valuation. It is increasingly used by U.S. and allied governments worldwide. Some experts see Palantir as "the next Raytheon of software." This means it is seen as a digital defense contractor for the next generation of warfare and intelligence.Palantir's software affects many parts of society. It touches border security, military defense, public health, and finance. However, most people don't even know about it. If you are applying for a visa, working in AI, or concerned about privacy, Palantir matters. In a world where data is powerful, Palantir could be the most powerful software company you have never heard of.

# TCS Laying Off 12,000 Employees: What Does It Mean?





The largest IT export company in India, TCS, which is the short form for the legendary Tata consultancy services is set to do something beyond expectations in terms of layoffs. The company is reportedly laying of several thousands of people in order to comply with its global order and demand.Tata Consultancy Services (TCS), one of India's biggest IT companies, is planning to lay off around 12,000 employees. This decision is part of the company's cost-cutting strategy. By reducing its workforce, TCS is expected to save ?700 to ?800 crore every year.These savings are likely to boost the company's Profit After Tax (PAT) by about 2%. In the competitive IT industry, companies are under constant pressure to maintain profits and stay ahead. Cutting jobs is seen as a quick way to reduce expenses and improve financial performance.However, this move has a big impact on employees and their families. Losing a job can be a major setback, especially for those who have worked in the company for many years. While TCS gains financially, thousands of workers are left uncertain about their future.This situation shows a hard truth in the corporate world, where one person's loss becomes another's gain. TCS may show stronger numbers in the coming quarters, but the human cost behind those numbers cannot be ignored. The company has not yet shared details about which departments or regions will be most affected by the layoffs.

# US Visa Rules Changed: Here's What's Happening!




The United States immigration department has been constantly changing the rules and regulations regarding the issuance of new visa policies and they have brought in a new change now.Starting from September 2, 2025, most people applying for a U.S. non immigrant visa will need to go for an in-person interview. This includes almost everyone, even children under 14 and adults over 79, who earlier could often skip the interview.This is a major change. For the past few years, many people were allowed to get a visa without visiting the U.S. embassy. This was helpful during the COVID-19 pandemic. But now, the U.S. government has decided to bring back the interview rule for better security checks.However, some people can still get a visa without an interview. These include those applying for diplomatic visas (A-1, A-2, C-3), staff of international organizations (G-1 to G-4), and NATO employees. Very few exceptions will be made for age groups under 14 and over 79.If you are planning to apply for a U.S. visa after September 2, you should be ready for an interview. This change may also mean longer wait times for appointments and visa processing.It's a good idea to check the official U.S. embassy or consulate website in your country for the latest updates and booking details







# పవర్ హిట్టర్‌తో పాటు ఆ ముగ్గురిపై కన్నేసిన చెన్నై సూపర్ కింగ్స్!



ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలం కోసం చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) వ్యూహాలు రచిస్తోంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరిగే మినీ వేలంలో కత్తిలాంటి ఆటగాళ్లను కొనుగోలు చేయాలనే లక్ష్యంతో రుతురాజ్ సేన ఉంది. రిటెన్షన్ ప్రక్రియలో భాగంగా 10 మంది ఆటగాళ్లను సీఎస్‌కే వేలంలోకి వదిలేసింది. ఆటగాళ్ల స్వాప్ ట్రేడ్ డీల్ నేపథ్యంలో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, సామ్ కరణ్‌ను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చేసి ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తెచ్చుకుంది. 10 మంది ఆటగాళ్లను వదిలేయడంతో పాటు రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడంతో చెన్నై సూపర్ కింగ్స్ పర్స్‌లో రూ. 43.4 కోట్ల భారీ సొమ్ము ఉంది. రిటెన్షన్ ప్రక్రియ అనంతర సీఎస్‌కేకు ఓవర్‌సీస్ ఓపెనర్‌తో పాటు డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ పేసర్, జడేజా స్థానాన్ని భర్తీ చేసే ఇండియన్ ఆల్‌రౌండర్, రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో ఆడగల స్పిన్నర్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ స్థానాలను భర్తీ చేసేందుకు సీఎస్‌కే ప్రధానంగా నలుగురు ఆటగాళ్లను టార్గెట్‌గా పెట్టుకుంది.

1. ఆండ్రీ రస్సెల్

వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ ఆండ్రీ రస్సెల్‌ను సీఎస్‌కే కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. సుదీర్ఘ కాలం కేకేఆర్‌కు ఆడిన అతన్ని ఆ జట్టు వదిలేసింది. రస్సెల్‌తో సామ్ కరణ్ స్థానాన్ని భర్తీ చేయాలనే ఆలోచనతో సీఎస్‌కే ఉంది. లోయరార్డర్‌లో దూకుడుగా ఆడే సామర్థ్యంతో పాటు మిడిల్ ఓవర్లలో కట్టడిగా బౌలింగ్ చేసే సత్తా రస్సెల్‌కు ఉంది. ప్రస్తుతం సీఎస్‌కే స్కౌట్‌గా ఉన్న ఏఆర్ శ్రీకాంత్ గతంలో కేకేఆర్‌కు స్కౌట్‌గా పనిచేశాడు. రస్సెల్‌ను ఆ జట్టు రిలీజ్ చేయగానే.. ఏఆర్ శ్రీకాంత్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. రస్సెల్ లోడింగ్ అని ఫొటో పెట్టాడు. ఈ క్రమంలోనే సీఎస్‌కేకు రస్సెల్ ప్రధాన టార్గెట్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అతను వేలంలో చిక్కకపోతే కామెరూన్ గ్రీన్‌ను కొనుగోలు చేసే ప్రయత్నం చేయవచ్చు.

రవి బిష్ణోయ్/ రాహుల్ చాహర్

నూర్ అహ్మద్‌కు తోడుగా రవి బిష్ణోయ్‌ను కొనుగోలు చేసే ప్రయత్నం చేయవచ్చు. అతను చిక్కకపోతే లెగ్ స్పిన్నర్ రాహుల్ చాహర్‌ను కోనుగోలు చేసే అవకాశం ఉంది. చెన్నైలోని చెపాక్ మైదానానికి రాహుల్ చాహర్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుంది.

3. గెరాల్డ్ కోయిట్జీ..

మతిష పతీరణ స్థానాన్ని భర్తీ చేసేందుకు గెరాల్డ్ కోయిట్జీని సీఎస్‌కే కొనుగోలు చేయవచ్చు. అతనికి బ్యాకప్‌గా లుంగి ఎంగిడి, మోహిత్ శర్మ, ఆకాశ్ దీప్ వంటి పేస్ బౌలర్లను కూడా సీఎస్‌కే ఆప్షన్లుగా పెట్టుకున్నట్లు అర్థమవుతుంది. మతీష పతీరణను తిరిగి కొనుగోలు చేసే ప్రయత్నం కూడా సీఎస్‌కే చేసే అవకాశాలు ఉన్నాయి.

4. ఫాఫ్ డుప్లెసిస్..

విదేశీ టాపార్డర్ బ్యాటర్‌గా క్వింటన్ డికాక్, ఫాఫ్ డుప్లెసిస్‌లో ఒకర్ని సీఎస్‌కే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఫాఫ్ డుప్లెసిస్ గతంలో సీఎస్‌కే అద్భుతమైన ఆరంభాలను అందించాడు. కొత్త కుర్రాళ్ల కోసం కూడా సీఎస్‌కే అన్వేషణ మొదలుపెట్టింది.

సీఎస్‌కే రిలీజ్ లిస్ట్:

రాహుల్ త్రిపాఠి, వాన్ష్ బేడీ, ఆండ్రూ సిద్దార్థ్, రచిన్ రవీంద్ర, సామ్ కరణ్(ట్రేడ్ ఔట్), దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, మతీష పతీరణ, రవీంద్ర జడేజా(ట్రేడ్ ఔట్), రవిచంద్రన్ అశ్విన్(రిటైర్మెంట్)

సీఎస్‌కే రిటైన్ లిస్ట్:

రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, మహేంద్ర సింగ్ ధోనీ, ఉర్విల్ పటేల్, సంజూ శాంసన్(ట్రేడ్ ఇన్), డేవాన్ కాన్వే, శివమ్ దూబే, జేమీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ గోపాల్, ముఖేష్ చౌదరి.

పర్స్ వాల్యూ: రూ. 43.4 కోట్లు

# ‘ఆంధ్ర కింగ్’ రన్ టైమ్ ఎంతంటే..

రామ్ పోతినేని, మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో వస్తున్న ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ విడుదలకు సిద్ధమవుతోంది. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో మంచి అంచనాలే ఉన్నాయి. నిన్న కర్నూలులో జరిగిన భారీ ఈవెంట్‌లో ట్రైలర్ విడుదల చేయగా, దానికి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ అందుతోంది. ముఖ్యంగా రామ్ ఎనర్జీ, ఫ్యాన్ ఎమోషన్ బాగా వర్కవుట్ అయినట్లు కనిపిస్తోంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన అప్డేట్ ఫిలిం నగర్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. అదే సినిమా రన్ టైమ్. లేటెస్ట్ టాక్ ప్రకారం, ఈ సినిమా నిడివి సుమారు 165 నిమిషాలు, అంటే 2 గంటల 45 నిమిషాల పాటు ఉండబోతోందట. సాధారణంగా ఈ మధ్య కాలంలో వచ్చే కమర్షియల్ సినిమాలు 2 గంటల 30 నిమిషాల లోపే ఉంటున్నాయి. ఆ లెక్కన చూస్తే ఇది కొంచెం నిడివి ఎక్కువే అని చెప్పాలి. గతంలో ‘మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి’ వంటి క్లాసీ హిట్ ఇచ్చిన దర్శకుడు మహేష్ బాబు పి, ఈసారి ఒక ఎమోషనల్ డ్రామాను ఎంచుకున్నారు. ఒక అభిమాని జీవితాన్ని, అతని ఎమోషన్స్ ని డీటైల్డ్ గా చూపించడానికి దర్శకుడు ఇంత సమయం తీసుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. కథలో విషయం ఉంటే ఆడియన్స్ గంటల తరబడి కూర్చోవడానికి రెడీగానే ఉంటారు కాబట్టి, మేకర్స్ ఈ రన్ టైమ్ ని లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర ‘సూపర్ స్టార్’ పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర నిడివి కూడా ఎక్కువే ఉండొచ్చు. అలాగే హీరోయిన్ గా భాగ్యశ్రీ బోర్సే, ఇతర కీలక పాత్రల్లో మురళీ శర్మ, రావు రమేష్, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ వంటి భారీ తారాగణం ఉంది. వీరందరి పాత్రలకు సరైన న్యాయం చేయాలంటే ఆ మాత్రం సమయం అవసరమేనేమో. ఇప్పటికే వివేక్ మెర్విన్ అందించిన పాటలు చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. మ్యూజిక్ పరంగా సినిమా సక్సెస్ అయ్యింది. ఇప్పుడు ఈ ‘లాంగ్ రన్ టైమ్’ వార్త నిజమైతే, ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్ లో స్క్రీన్ ప్లే ఎంత గ్రిప్పింగ్ గా ఉంటుందనేది కీలకం. ఎక్కడా బోర్ కొట్టకుండా కథను నడిపిస్తే, ఈ నిడివి సినిమాకు ప్లస్ అవుతుంది తప్ప మైనస్ కాదు. అయితే, ఈ రన్ టైమ్ పై నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. సెన్సార్ పూర్తయితే అసలు నిడివిపై పూర్తి క్లారిటీ వస్తుంది. రిలీజ్ కు ఇంకా వారం రోజులే సమయం ఉండటంతో, ఎడిటింగ్ వర్క్ చివరి దశలో ఉంది. మరి ఈ ఎమోషనల్ రైడ్ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.



# లవ్ స్టోరీస్ చేయాలంటే నాగ చైతన్య ఎందుకు భయపడ్డాడు..?



యువ సామ్రాట్ నాగ చైతన్య లవ్ స్టోరీస్ చేయాలంటే భయపడ్డాడా అదేంటి అసలు చైతన్య అలా భయపడాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటే.. కోవిడ్ తర్వాత అన్ని యాక్షన్ సినిమాలు.. యూనివర్సల్ మూవీస్ మాత్రమే చూస్తున్నారని లవ్ స్టోరీస్ చూస్తున్నారని అందుకే ఆ టైం లో తాను లవ్ స్టోరీస్ చేయడానికి భయపడ్డానని రీసెంట్ గా చెప్పారు నాగ చైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన ప్రేమంటే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నాగ చైతన్య గెస్ట్ గా వచ్చారు. ఈ ఈవెంట్ లోనే నాగ చైతన్య ఆఫ్టర్ కోవిడ్ అందరు యాక్ష, వరల్డ్ యూనివర్సల్ సినిమాలనే చూస్తున్నారని లవ్ స్టోరీస్ చేయలేదని అన్నారు. నాకు లవ్ స్టోరీస్ అంటే చాలా ఇష్టం.. యాక్టర్ గానే కాదు ఆడియన్ గా కూడా లవ్ స్టోరీస్ నే ఇష్టపడతాను. ఐతే కోవిడ్ టైం లో లవ్ స్టోరీస్ ఆడవని భయపెట్టారు. కానీ రీసెంట్ టైమ్స్ లో లవ్ స్టోరెస్ వస్తే ఎలా ఉంటుందో ప్రూవ్ అయ్యిందని అన్నారు నాగ చైతన్య. ఇక ఇదే ఈవెంట్ లో నవనీత్ ఒక ఫ్రెష్ లవ్ స్టోరీతో వస్తున్నందుకు హ్యాపీగా ఉందని అన్నారు. ప్రియదర్శి గురించి మాట్లాడుతూ.. వన్ ఆఫ్ ది మోస్ట్ వర్సటైల్ యాక్టర్ అతను. స్మాల్ బడ్జెట్.. బిగ్ బడ్జెట్.. హారర్, రొమాన్స్, కామెడీ, యాక్షన్ ఏదైనా ఓ పక్క సపోర్టింగ్ రోల్స్ చేస్తూ లీడ్ రోల్స్ తో తన కెరీర్ ని బాగా బిల్డ్ చేసుకుంటున్నాడు. అందుకు ప్రియదర్శిని అప్రిషియేట్ చేయాలని అన్నారు. ఇక ఆనందితో కస్టడీ టైం లో చిన్న రోల్ కోసం స్క్రీన్ షేర్ చేసుకున్నాం.. తమిళ్, తెలుగు రెండిటిలో సినిమాలు చేస్తుందని అన్నారు. ప్రేమంటే సినిమాలో సుమ ఫ్రెష్ సర్ ప్రైజ్. మామూలుగా ఆమె ఈవెంట్స్ లో ఇంటరాగేషన్ ఎలా ఉంటుందో తెలుసు.. అలాంటిది ఒక పోలీస్ రోల్ లో సుమ ఇంటరాగేషన్ బ్లాస్ట్ అవుతుందని అన్నారు నాగ చైతన్య. సినిమాకు లియోన్ జేంస్ మ్యూజిక్ బాగుంది. చిత్రయూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు నాగ చైతన్య. ఐతే ఈవెంట్ లో నాగ చైతన్య లవ్ స్టోరీస్ చేయడానికి భయపడటం ఏంటని అక్కినేని ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. అక్కినేని హీరోలకు లవ్ స్టోరీస్ బాగా సూట్ అవుతాయని కామెంట్ చేస్తున్నారు. నాగ చైతన్య కూడా ప్రేమకథలతోనే ప్రేక్షకులకు చేరువయ్యాడని అంటున్నారు. లాస్ట్ ఇయర్ కూడా నాగ చైతన్య తండేల్ సినిమాతో సక్సెస్ అందుకున్నారు. అది కూడా ఒక లవ్ స్టోరీనే కాబట్టి నాగ చైతన్య ఎలాంటి డౌట్లు లేకుండా ప్రేమకథలతో సినిమాలు చేయొచ్చని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# చికిరి ఒక్కటే కాదు.. చరణ్ అన్నీ చితక్కొట్టేస్తాడా..?

ఉప్పెన తర్వాత రెండో సినిమానే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో ఛాన్స్ అందుకున్నాడు డైరెక్టర్ బుచ్చిబాబు. అందుకే వచ్చిన ఈ అవకాశాన్ని ఎక్కడ మిస్ యూజ్ చేసుకోకుండా ది బెస్ట్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. చరణ్ తో బుచ్చి బాబు చేస్తున్న పెద్ది సినిమా సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. రంగస్థలం తర్వాత చరణ్ మరోసారి ఒక పీరియాడికల్ కథతో అది కూడా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ ఉన్న సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమా నుంచి చికిరి సాంగ్ రిలీజ్ అవగా అది ఇప్పటికే ట్రెండింగ్ లో ఉంది. పెద్ది సినిమాకు ఏ.ఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సో సినిమా సాంగ్స్ తో కూడా హైలెట్ అయ్యేలా ఉంది. ఆల్రెడీ ఫస్ట్ సాంగ్ గా వచ్చిన చికిరి బ్లాక్ బస్టర్ అయ్యింది. రాబోతున్న నెక్స్ట్ సాంగ్స్ కూడా అందుకు తగినట్టుగానే ఉంటాయట. ఐతే చికిరి సాంగ్ లో చరణ్ స్టెప్పులు చూసి ఫ్యాన్స్ ఖుషి అయ్యారు. అంతేకాదు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా సరే ఈ సాంగ్ రీల్స్ చేస్తూ ట్రెండింగ్ లో ఉంచుతున్నారు. ఐతే చికిరి శాంపిల్ మాత్రమే అని.. ఇంకా సినిమాలో చరణ్ డ్యాన్స్ చేసే సాంగ్స్ ఉన్నాయని అంటున్నారు. చికిరి కాదు పెద్ది సినిమాలో అన్ని సాంగ్స్ లో చరణ్ చితక్కొట్టేశాడని చెబుతున్నారు. చికిరి సాంగ్ కి వచ్చిన రెస్పాన్స్ తో మేకర్స్ సూపర్ హ్యాపీగా ఉన్నా రాబోతున్న సాంగ్స్ మరింత సర్ ప్రైజ్ చేస్తాయని అంటున్నారు. చరణ్ డ్యాన్స్ తో పెద్ది సాంగ్స్ విజువల్స్ పరంగా కూడా నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటాయని అంటున్నారు. చరణ్ పెద్ది సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. రెహమాన్ మ్యూజిక్.. జతగా జాన్వి.. ఇక చరణ్ దూకుడిని ఆపేది ఎవరు చెప్పండి. చికిరి సాంగ్ తో ఆడియన్స్ అంతా సూపర్ హ్యాపీగా ఉండగా పెద్ది నుంచి నెక్స్ట్ వచ్చే సాంగ్స్ కూడా ఒక దానికి మించి మరొకటి అనిపించేలా ఉంటాయని అంటున్నారు. మరి పెద్ది కథ, కథనాలు ఒక లెక్క అయితే సాంగ్స్ లో చరణ్ చేసే డ్యాన్స్ హంగామా మరో లెక్క అనిపించేలా బజ్ ఉంది. ఇదంతా చికిరి సాంగ్ ఇచ్చిన జోష్ అని తెలుస్తున్నా చరణ్ సినిమా కాబట్టి ఆమాత్రం ఎక్స్ పెక్టేషన్స్ ఉండటంలో తప్పులేదని విశ్లేషకులు అంటున్నారు. ఉప్పెన లో కూడా సాంగ్స్ విషయంలో బుచ్చి బాబు తన టేస్ట్ ఏంటో చూపించాడు. ఐతే స్టార్ హీరోతో కమర్షియల్ మూవీగా చేస్తున్న పెద్ది విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. మరి పెద్ది డ్యాన్స్ హంగామా థియేటర్ లో ఫ్యాన్స్ కి ఎలాంటి ఫీస్ట్ అందిస్తుంది అన్నది చూడాలి. రామ్ చరణ్ పెద్ది సినిమా 2026 మార్చి 27న రిలీజ్ లాక్ చేశారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM